TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

## సీయూఈటీ పీజీ 2024 ఫైనల్ ఆన్సర్ కీ వచ్చేసింది. ఇలా చెక్ చేసుకోండి..



సీయూఈటీ పీజీ 2024 ఫైనల్ ఆన్సర్ కీని 2024 ఏప్రిల్ 12న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. 2024 - 25 విద్యా సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన ఈ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ పీజీ 2024) కు హాజరైన అభ్యర్థులు సీయూఈటీ పీజీ అధికారిక వెబ్ సైట్ pgcuet.samarth.ac.in లో ఫైనల్ ఆన్సర్ కీని చెక్ చేసుకోవచ్చు.

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

| ఆదివారం, ఏప్రిల్ 14, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 188 | వెల : రూ. 6.00 | పేజీలు : 06 |
|---|---|---|---|---|---|

# సీఎం జగన్పై రాయితో దాడి కంటికి గాయం



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిపై రాయితో దాడికి పాల్పడ్డారు ఓ అగంతకుడు. బస్సుయాత్రలో భాగంగా సింగనగర్కు చేరుకున్న క్రమంలో సీఎం జగన్పై రాయితో దాడి చేశారు. బస్సుపై నుంచి సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో రాయితో దాడి జరిగింది. అయితే ఆ రాయి అత్యంత వేగంగా సీఎం జగన్ కనుబొమ్మకు తాకింది. సీఎం జగన్ పై క్యాట్ బాల్తో దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాయి తగలడంతో సీఎం జగన్ ఎడమ కంటికి కనుబొమ్మపై గాయమైంది. సీఎం జగన్ పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి ఎడమ కంటికి సైతం గాయమైంది. వెంటనే సీఎం జగన్కు బస్సులో ప్రథను చికిత్స అందించారు వైద్యులు ప్రథమ చికిత్స తర్వాత మళ్లీ బస్సుయాత్ర కొనసాగించారు సీఎం జగన్ విజయవాడలో సీఎం జగన్ కోసం జనం పోటెత్తారు. విజయవాడ సిటీలో మూడున్నర గంటలుగా సీఎం జగన్ బస్సుయాత్ర అప్రతిహతంగా భారీ రోడ్ షో కొనసాగుతోంది. సీఎం జగన్కు వస్తున్న ప్రజాభిమానాన్ని ఓర్వలేక టీడీపీ వర్గాలే దాడికి తెగబడ్డారని విజయవాడ వైఎస్సార్సీపీ నేతలు అంటున్నారు.

వైద్యుల సలహామేరకు మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి కేసరపల్లి క్యాంప్ నుండి సీఎం జగన్ చేరుకున్నారు. అక్కడ వైద్యులు సీఎం జగన్ గాయానికి తదుపరి చికిత్స చేశారు. గాయానికి రెండు కుట్లు పదాయని వైద్యులు తెలిపారు. వైద్యుల చికిత్స అనంతరం సీఎం జగన్ కేసరపల్లి నైట్ హాల్ట్ శిబిరానికి చేరుకున్నారు. సీఎం జగన్ తో పాటుగా వైఎస్ భారతీ ఉన్నారు. గాయం కారణంగా సీఎం వైయస్ జగన్ ను విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచించారు.

(- మిగిలినది 2వ పేజీలో )

## 400 కాదు.. 200 సీట్లు దాటి చూపించండి

-భాజపాపై మమత వ్యాఖ్యలు



లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు 200 సీట్లు కూడా రావని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. మోదీవన్నీ అబద్ధపు గ్యారెంటీలేనంటూ దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని భాజపా కాలరాస్తోందని విమర్శించారు. జల్పాయ్ గురిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం పాల్గొన్న సందర్భంగా కేంద్రంపై ఆమె తనదైన శైలిలో నిప్పులు చెరిగారు. ఉత్తర బెంగాల్‌కు కేంద్రం చేసిందేమీ లేదని మమత అన్నారు. మోదీవన్నీ తప్పుడు హామీలేనని, వాటి ఉచ్చులో పడొద్దని ఓటర్లకు హితవు పలికారు. ముందు రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి అప్పుడు గ్యారెంటీల గురించి మాట్లాడాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లలో మిత్రులతో కలిసి విజయం సాధించాలని భాజపా లక్ష్యంగా నిర్దేశించుకున్న వేళ మమత కీలక వ్యాఖ్యలు చేశారు. "2021 అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలానే అన్నారు. బెంగాల్‌లో 200 సీట్లలో గెలుస్తామని ప్రగల్భాలు పలికారు. 70 దగ్గర ఆగిపోయారు. అందులో 10 మంది ఇప్పటికే మా పార్టీలో చేరారు. ఇప్పుడు 400 సీట్లలో గెలుస్తామని ధాంబికాలు పలుకుతున్నారు. ముందు 200 సీట్లు దాటి చూపించండి" అని మమత వ్యాఖ్యానించారు.

(- మిగిలినది 2వ పేజీలో )

## సాయాజి షిండే హెల్త్ అప్డేట్ ప్రకటించిన వైద్యులు



ప్రముఖ నటుడు సాయాజి షిండేకు ఏప్రిల్ 12న ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. మహారాష్ట్రలోని సతారాలో ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. సాయాజి షిండే కొద్దిరోజుల క్రితమే అస్వస్థతకు లోనయ్యారని డాక్టర్ సోమనాథ్ తెలిపారు. అందువల్ల ప్రస్తుతం ఆయనకు ఆంజియోప్లాస్టీ చేశామని ఆయన పేర్కొన్నారు. సాయాజి షిండే హృదయంలోని కుడివైపు సిరలు పూర్తిగా మూసుకుపోయాయి. దాంతో ఆయనకు వైద్యులు ఆంజియోప్లాస్టీ చేశారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జి చేస్తామని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన పూర్తి ఆరోగ్యంగానే ఉన్నారని వైద్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో సాయాజి షిండే కూడా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ చేశారు. 'అందరికీ నమస్కారం, నేను చాలా బాగున్నాను. నన్ను ప్రేమించే నా శ్రేయోభిలాషులు చూపిన అభిమానానికి ఫిదా అవుతున్నాను. మీ అందరూ నాతోనే ఉన్నారు. చింతించాల్సిన పని లేదు. త్వరలోనే నేను మీ అందరి ముందుకు వస్తాను.' అని ఆయన అన్నారు. సాయాజి షిండే తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, మరాఠీ, భోజ్‌పురి, హిందీ భాషల్లో అనేక సినిమాలు చేశారు. తెలుగులో.. గుడుంబా శంకర్, ఆంధ్రుడు, అతడు, పోకిరి, లక్ష్మి, ఆట, దుబాయ్ శీను, ఆర్య 2, అరుంధతి, మిస్టర్ పర్ఫెక్ట్, దూకుడు, బిజినెస్‌మెన్.. ఇలా అనేక చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యారు.

## బల్దియా చైర్పర్సన్ పీఠం మార్పు ఎవరికీ లాభం?

- షబ్బీర్ అలికా...? గంప గోవర్ధన్ కా..?
- ఈ మార్పులో ఎవరి వాటా ఎంత ?
- చైర్మన్ మార్పుతో బల్దియాలో అవినీతి అంతమయ్యేనా..?
- బీఆర్ఎస్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ కి మద్దతు
- గోవా టూర్ ఖర్చు అధిష్టానిదా? కాబోయే చైర్మన్ దా ?
- పార్టీ పేరు మారుతుందా నాయకులు మరుతున్నారా?
- కారు దిగి హస్తం పార్టీలో చేరిన నాయకులే చైర్పర్సన్ పీఠంపై కన్నేసరా..?
- అవిశ్వాసం నెగ్గిన మళ్ళీ క్యాంప్ కి వెళ్లిన కౌన్సిలర్స్
- ఈ క్యాంప్ నిర్వహిస్తున్నా నాయకులు ఎవరు
- క్యాంపులో లోకల్ రిపోర్టర్ ల పాత్ర ఏమిటి ?
- రిపోర్టర్ అని చెప్పుకుంటూ మధ్యవర్తిత్వం వహిస్తున్నారా..?



కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ పిఠం కోసం ఒకరిని కాదని ఒకరు పోటీపడుతున్నట్లు సమాచారం. ఈ చైర్మన్ మారడం వల్ల ఎవరెవరికి ఎంత లాభం అనేది ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో జోరుగా చర్చ జరుగుతుంది . ఎంపీ ఎలక్షన్ కోడ్ పోను మిగిలేది నాలుగు నెలలు మాత్రమే, ఈ నాలుగు నెలల్లో వాళ్ళు సంపాదించేది ఎంత ? చైర్మన్ పదవి మార్పు కోసం చేస్తున్న ఖర్చులు ఎంత..? ఈ ఖర్చులన్నీ అధికార పార్టీ చేస్తుందా లేక అభ్యర్థి కర్చు చేస్తోంన్నాడా అనేది ప్రశ్న, పార్టీ ఖర్చు చేస్తే వారి ఉనికిని చాటుకోవడానికి మాత్రమే అనుకోవచ్చు, అభ్యర్థి మాత్రం ఖర్చు చేస్తే సుమారు ఇప్పటికే అరకోటి వరకు ఖర్చయినట్లు సమాచారం. బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థికి మద్దతు తెలుపడం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి.

(- మిగిలినది 2వ పేజీలో )

## జైలులో నేతల బండారం బయట పెడుతా

-మరోసారి సుఖేశ్ చంద్రశేఖర్ లేఖాస్త్రం



మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా తీహార్ జైలులో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ రాసిన లేఖ సంచలనం రేపుతుంది. లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు జైలులో సకల సదుపాయాలు పొందుతున్నారని లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. అధికార దుర్వినియోగంతో తీహార్ జైలులో నచ్చిన వారికి పోస్టింగ్ ఇచ్చారని, మాజీమంత్రి సత్యేంద్ర జైన్ తనకు సన్నిహితుడైన ధనుంజయ రావత్‌ను జైలు అధికారిగా నియమించుకున్నారని ఆరోపించారు. మూడు రోజుల నుంచి జైళ్ల శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ అధికారుల ద్వారా నన్ను బెదిరిస్తున్నారని, దీనిపై స్టేట్మెంట్ ఇవ్వొద్దు అంటూ ఒత్తిడి చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. నన్ను ఎవరు బెదిరించినా నేను వెనక్కు తగ్గనని, మొత్తం నేతల బండారం బయటపెడతానని సుఖేశ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## రేపు ఢిల్లీకి కేటీఆర్.. కవితను కలిసేందుకే హస్తినకు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. ఆయన తన సోదరి కవితను కలిసేందుకు ఢిల్లీకి వెళుతున్నారు. సీబీఐ కార్యాలయంలో కవితను కేటీఆర్ కలిసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కవిత అరెస్టయి దాదాపు నెల రోజులు కావస్తుండటంతో ఆమెతో భేటీ అయి కుటుంబ విషయాలను చర్చించనున్నారు. సీబీఐ కస్టడీలోకి... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేటి నుంచి సీబీఐ కస్టడీలో విచారణను ఎదుర్కొననున్నారు. మూడు రోజుల పాటు కవితను సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో నేటి నుంచి ఆమె సీబీఐ ప్రధాన కార్యాలయంలోనే ఉండనున్నారు. అందుకోసమే కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కవితను కలుస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా సమావేశం



భారత ప్రజల్లో రగులుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తియైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. దీంతో ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో సమావేశం జరిగింది.

## జైలు నుంచి విడిపించేందుకు రూ.34 కోట్లు



మరణ శిక్ష ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని కాపాడేందుకు కేరళీయులు రూ. 34 కోట్లు సేకరించారు. కోజికోడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్ సౌదీ అరేబియాలో ఓ బాలుడికి కేర్ టేకర్‌గా ఉండేవారు. కానీ 2006లో ఆ బాలుడు పొరపాటున చనిపోవడానికి అబ్దుల్ కారణమయ్యాడు. దీంతో అతడికి కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ క్రమంలో బ్లడ్ మనీ కింద రూ. 34 కోట్లు చెల్లిస్తే మరణ శిక్ష తప్పించేందుకు బాధిత కుటుంబం అంగీకరించడంతో వారు ఈ నిధులు సేకరించారు.

# సీఎం జగన్పై రాయితో దాడి కంటికి గాయం



దీంతో నేడు సీఎం జగన్ యాత్రకు విరామం ప్రకటించారు. తదుపరి కార్యక్రమాన్ని ఆదివారం విడుదల చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. సీఎం జగన్ పై దాడి ఘటనపై పోలీసు శాఖ సీరియస్ ప్రత్యేక బృందాల ఏర్పాటు, క్యాట్ బాల్: వినియోగించే వ్యక్తులను గుర్తించే పనిలో పోలీసులు. అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడే ఈ దాడి చేయించి ఉంటాడని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై దాడిని ఖండించిన తిరుపతి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు చెప్పులతో కొట్టి ఫ్లెక్సీని కాల్చి వేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికి, పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నీచమైన చర్యకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఐశ్వర్య.. తొలి ట్రాన్స్‌జెండర్ సివిల్ సర్వెంట్

ఆమె పుట్టుకతోనే మగ.. కానీ అన్ని ఆడ లక్షణాలే. ఇంట్లో నుంచి మొదలుకుంటే.. విద్యాలయాల వరకు అందరూ ఆమెను అవమానించిన వాళ్లే.. హేళన చేసిన వాళ్లే. చివరకు కన్న తండ్రి కూడా ఆమెను పట్టించుకోలేదు. ఈ అవమానాలు, అవహేళనలు, చీత్కారాలతో నిత్యం బాధలు అనుభవించిన ఆమె.. తొలి ట్రాన్స్‌జెండర్ సివిల్ సర్వెంట్‌గా నిలిచింది. ఆమెనే ఐశ్వర్య రుతుపర్ణ ప్రధాన్. ప్రస్తుతం ఆమె ఒడిశా ఫైనాన్షియల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**ఎవరీ ఐశ్వర్య రుతుపర్ణ ప్రధాన్ :**

ఒడిశా కందమాల్ జిల్లాలోని కతిబగేరి గ్రామంలో ఐశ్వర్య జన్మించారు. ఆమె అసలు పేరు రతీకాంత. అయితే ఆమె అబ్బాయిలా పుట్టినప్పటికీ అన్ని ఆడ లక్షణాలే. దీంతో కుటుంబ సభ్యులతో పాటు బయటి సమాజం నుంచి ఆమెకు అనేక అవమానాలు ఎదురయ్యాయి. ఆరో తరగతిలో ఉన్నప్పుడు అందరి వేధింపులు భరించలేక తాను ఆడ అని గట్టిగా అందరికీ తెలిసేలా చెప్పింది. అక్కడితో ఆమెకు వేధింపులు ఆగుతాయనుకుంది. కానీ అది జరగలేదు. యూనివర్సిటీలోనూ ఐశ్వర్యను ర్యాగింగ్ చేశారు. అలాంటి వాటికి ఆమె భయపడలేదు. ఉత్కల్ యూనివర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తి చేశారు. మాస్టర్స్ డిగ్రీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పట్టా పుచ్చుకున్నారు. జర్నలిజంలో పీజీ డిప్లొమా కోర్సు కూడా పూర్తి చేశారు. ఒడిశా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో చేరే కంటే ముందు ఆమె సిండికేట్ బ్యాంకులో పని చేశారు. ఐశ్వర్య జర్నీలో ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉన్నది భూమిక. భూమిక ఐశ్వర్య చిన్నపట్నుంచి ఫ్రెండ్స్. ఇద్దరికి ఒకే స్కూల్. ఇక ఐశ్వర్యను వేధింపులకు గురి చేసినప్పుడు భూమిక ధైర్యాన్నిచ్చేంది. ఒకానొక దశలో ఐశ్వర్య స్కూల్ మానేయాలనుకుంది. కానీ భూమిక చెప్పిన ధైర్యంతో, అన్ని అవాంతరాలను ఎదుర్కొని ఐశ్వర్య ముందుకు కదిలింది. తన చదువును కొనసాగించింది. చివరకు ఒడిశా సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. భూమికకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఐశ్వర్య తెలిపారు.

## 400 కాదు.. 200 సీట్లు దాటి చూపించండి

భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన, ఉపాధి హామీ నిధులను రాష్ట్రానికి విడుదల చేయకుండా బకాయి పెట్టిందన్నారు. తాము ఆదాయం రూపంలో రూ.6.80 లక్షల కోట్లు ఇస్తే.. కేంద్రం తమకు రూ.1.74 లక్షల కోట్లు బకాయి పెట్టిందన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వాన్ని ఎలా నడపాలని ప్రశ్నించారు. గుజరాత్, మహారాష్ట్ర, యూపీకి ఇచ్చిన లెక్కల్ని బయటకు తీయాలన్నారు. "మమ్మల్ని దొంగలు అనడం కాదు.. మీరే అసలు దొంగలు, దోపిడీదారులు, దేశంలో అతిపెద్ద మాఫియా" అంటూ మమత దుయ్యబట్టారు. దేశంలో కలిసి పనిచేస్తాం గానీ.. బెంగాల్‌లో మాత్రం కాంగ్రెస్, సీపీఎంతో కలిసేది లేదన్నారు. ఆ పార్టీలు భాజపాతో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు.

# బల్దియా చైర్పర్సన్ పీఠం మార్పు ఎవరికీ లాభం?

కాబోయే చైర్మన్ తనకు మద్దతు ఇచ్చే కౌన్సిలర్లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నజరానా ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జోరుగా జరుగుతుంది. చైర్మన్ పీఠం దక్కాలంటే సుమారు రెండు కోట్ల వరకు ఖర్చు చేయవలసిందే. ఇంత ఖర్చు చేసి చైర్మన్ గిరి దక్కాక మూడు నెలలు మాత్రమే చైర్మన్గా పదవిలో కొనసాగుతారు. ఈ మూడు నెలల్లో ఎంత చేసిన రెండు కోట్ల సంపాదించడం అనివార్యం, భూ కబ్జాలు చేస్తే తప్ప ఈ డబ్బులు రికవరీ కావు అని మున్సిపల్ పరిధిలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కొక్కోళ్లలుగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని భూములను కబ్జా చేశారు.

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, నిట్టు జాహ్నవి తండ్రి అయిన నిట్టు వేణు ఈ మధ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ పార్టీ వాళ్ళే తమను మోసం చేశారని వారిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధిష్టానం పట్టించుకోవడంలేదని తాము అధికారం కోల్పోవడానికి తమ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నే కారణమని విలేకరుల సమావేశంలో పేర్కొనడం విశేషం.

**గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ లో ప్రవేశం రాజకీయ పరిణామమా ? అనుకోని సంఘటన ?**

ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు తిరుమలరెడ్డిని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చొక్కా పట్టి కొట్టడంతో అతనిని పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో వెంటనే అతను కాంగ్రెస్ పార్టీలో చేరడం చకచక జరిగిపోయాయి. వీటి అన్నిటినీ పరిశీలించి చూస్తే బిఆర్ఎస్ నాయకులు కావాలనే కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతూ త్వరలోనే వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. అదే గనక జరిగితే పార్టీ పేరు మారుతుంది తప్ప నాయకులు మారడం లేదనేది ప్రజలు గమనిస్తున్నారు. గడ్డం చేంద్రా శేఖర్ రెడ్డి పార్టీ లో చేరిన రోజే కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేర్చుకున్నారు మాచారెడ్డీ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ధర్నా చేసిన కుడా అధిష్టానం పట్టించుకోకపోవడం అదే నాయకునికి మునిసిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పార్టీ జెండా మోసిన నాయకులను గుర్తించడంలేదని నాయకులలో ఒక చర్చ జరుగుతుందని సమాచారం

**చైర్మన్ మార్పు తో అవినీతి అంతం అవుతుందా...**

ప్రస్తుతం ఉన్న చైర్పర్సన్ నీట్టు జాహ్నవి తండ్రి వేణుగోపాల్ రావు కి మాజీ ఎంఎల్ఏ గంప గోవర్ధన్ లా మధ్య వర్గ విభేదాలు రావడంతో టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వయంగా పార్టీ కౌన్సిలర్లు అందరినీ కుడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆదేశించిన అనంతరం టీఆర్ఎస్ కౌన్సిలర్స్ గోవా క్యాంప్ కి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారని సొంత పార్టీకే పంగాణమం పెట్టే నాయకులు టీఆర్ఎస్ పార్టీలో ఉన్నారనీ వేణుగోపాల్ రాయ్ ఆరోపించారు .

ఇప్పటివరకు మునిసిపల్ లో జరిగిన అవినీతి కి ఛైర్పర్సన్ మరియు వాయిస్ ఛైర్పర్సన్ కి బాగముంటే మరి ఇపుడు ఎవరిని చైర్మన్ చేయాలని అధిష్టానం నిర్ణిస్తుంది చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ అని పేరు చెపుకున్నత మాత్రాన వారిది అవుతుందా ఛైర్పర్సన్ కుర్చీ ఎక్కే నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారా లేక టీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చార అని చర్చ జరగుతుంది టీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన కౌన్సిలర్స్ అందరు ఎన్నుకునే నాయకునూతో కామారెడ్డి మునిసిపల్ లో అవినీతి అంతం అవుతుందా అని వేచి చూడాలి

**అవిశ్వాసం నెగ్గిన మళ్ళీ క్యాంప్ కి తరలింపు**

జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే మళ్ళీ తమ పార్టీ కౌన్సిలర్స్ అందరినీ మళ్ళీ తమకే మద్దతు ఇవ్వాలని క్యాంప్ కి తరలించిన పార్టీ నాయకులు క్యాంప్ కి సంబంధం లేని ఒక లోకల్ రిపోర్టర్ అని చెప్పుకునే వ్యక్తికి క్యాంప్ లో ఎందుకు ప్రత్యక్షం అయ్యాడు అక్కడ అతనికి ఎం పని క్యాంప్ కి వెళ్లిన కౌన్సిలర్ లా యొక్క ఫోటోలు వీడియోలు తీసి తర్వత బ్లాక్ మెయిల్ చేయుడానికేనా? లేకా ఈ క్యాంప్ లో ఏమైనా మధ్యవర్తిత్వం చేయడానికా? కౌన్సిలర్స్ ఇక్కడే ఉంటే తమకు మద్దతు ఇవ్వరనే ఆలోచనతో కౌన్సిలర్స్ అందరిణి కుడా క్యాంప్ రాజకీయాలు ఎక్కువగా ప్రభావం చూపుతున్న కామారెడ్డి మునిసిపల్ చైర్మన్ పీఠం ఎవర్ని వరిస్తుందో అని 15వ ఎది వరకు వేచి చూడాల్సిందే .

## కంటోన్మెంట్ బై పోల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: శ్రీగణేష్




సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాండిడేట్ శ్రీగణేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్ బై పోల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. నియోజకవర్గ ప్రజలను నుండి తనకు మంచి రెస్పాన్స్ వస్తోందని.. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల ప్రజాపాలనే తనకు బలమని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికకు బీజేపీకి ఇంకా అభ్యర్థే దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి ఎన్నికల్లో మతం సెంటిమెంట్ వర్కౌట్ కాదని బీజేపీని విమర్శించారు. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నుండి బీజేపీ అభ్యర్థిగా శ్రీగణేష్ పోటీ చేసిన విషయం తెలిసిందే.
బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత చేతిలో ఓటమి పాలై శ్రీగణేష్ సెకండ్ ప్లేస్‌లో నిలిచారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత మృతి చెందడంతో కంటోన్మెంట్ స్థానిక ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో శ్రీగణేష్ గత ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీకి రాజీనామా చేసిన అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ శ్రీగణేష్‌ను కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. బీఆర్ఎస్ నుండి దివంగత ఎమ్మెల్యే సాయన్న మరో కూతురు నివేదిత బరిలోకి దిగుతుండగా.. బీజేపీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. కంటోన్మెంట్ బై పోల్ ఎవరో గెలుస్తారో తెలియాలంటే జూన్ 4వరకు వేచి చూడాల్సిందే.

## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన భాజపా నేతలు




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు భాజపా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మక్తల్ భాజపా నేత జలంధర్‌రెడ్డితో పాటు సంగారెడ్డి ఇన్‌ఛార్జి పులిమామిడి రాజుకు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, మంత్రి కొండా సురేఖ, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు తదితరులు పాల్గొన్నారు

## కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 15న విచారించనున్న సుప్రీం



మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ దిల్లీ హైకోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో వేసిన పిటిషన్‌ను భారత సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న విచారించనుంది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరపనుంది.
ఎక్సైజ్ పాలసీ కేసులో మనీలాండరింగ్ విచారణకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నెల రోజుల క్రితం అరెస్టు చేసింది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు నిరాశే ఎదురైంది.
సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని దిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. మనీలాండరింగ్‌పై ఈడీ ఆధారాలు చూపించిందని, 2022 గోవా ఎన్నికలకు రూ.45 కోట్లు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని పేర్కొంది. తాజాగా కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారు.
మద్యం దుకాణాల వ్యాపారులకు లైసెన్సులు మంజూరుచేయడానికి వారి నుంచి ఆప్ నాయకులు రూ.100 కోట్లు తీసుకున్నారని సీబీఐ, ఈడీ ఆరోపించాయి.
ఈ విధానం ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా, కొందరు మద్యం వ్యాపారులకు అనుకూలంగా ఉందని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. కేజ్రీవాల్‌తోపాటు ఆప్ నేత మనీష్ సిసోడియా ఇదే కేసులో గతేడాది ఫిబ్రవరి నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులో జైలు శిక్ష అనుభవించిన మరో ఆప్ నేత సంజయ్ సింగ్ ఇటీవల బెయిల్ పై బయటకు వచ్చారు.

## షార్ట్ సర్క్యూటుతో తాటాకుల ఇల్లు దగ్ధం



దుమ్ముగూడెం మండలం భైరాగులపాడు గ్రామానికి చెందిన జుంజురి నరసింహ అనే వ్యక్తి చిన్నపాటి కిరణ్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంటాడు. శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూటుతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి . మంటలు తాటాకులు ఇల్లు కాలి బూడిదైంది. సుమారు రూ. 5 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధ్యత కుటుంబసభ్యులు చెప్పారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు

## పాల్తేరులో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు



**అక్షరవిజేత, పాయకరావుపేట.**
పాయకరావుపేట మండలం, పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దివంగత దేవవరపు లోవరాజు కుమారులు హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవార్ల పెళ్లి రాటవేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు గ్రామ పెద్దలు, పెళ్లిరాటను పసుపు కుంకుమలతో అలంకరించారు. నవధాన్యాలు సమర్పించి ముహూర్త సమయానికి పెళ్లిరాటను వేసి పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... న్యాయవాది రాంబాబు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి నాడు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయుడం జరిగిందని, మహా అన్న సమారాధన కూడా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు తలుపులమ్మ తల్లి ఆలయ ధర్మకర్త దేవరపు వెంకట్రావు, దేవవరపు రాజబాబు, పాల్తేరు మాజీ ఉప సర్పంచులు దేవవరపు రాము, దేవవరపు శ్రీనివాస్, కొంకిపూడి మూలయ్య, వార్డ్ మెంబర్ దేవవరపు బుజ్జి, విశ్వనాధుని వెంకటేష్ , చంద్రబాబు, పారేపల్లి గోవిందు, దేవవరపు బుల్లి బాబు, గోవిందు, తేలుగుంట నూరిబాబు, గానాల మల్లేశ్వరరావు, కోన వీరబాబు, కడింపల్లి సత్తయ్య , ఉంద్రాసి భొజ్జియ, అధిక సంఖ్యలో మహిళా పేరంటాళ్ళు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజవర్గం లో కొనసాగుతున్న వలసలు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోనికి వలసలు కొనసాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కేతనకొండ గ్రామంలో శనివారం రాత్రి రచ్చబండ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ వైకాపా నేతలకు పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ మాజీ సభ్యులు అంకశాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పగడాల జమలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పగడాల పుల్లారావు, వైసీపీ నాయకులు షేక్ మున్నా, సయ్యద్ ఖాసిం, షేక్ కరీముల్లా, జాగంటి లక్ష్మీనారాయణ, షేక్ అల్లాసాహెబ్, పగడాల రామారావు, శంకరశెట్టి రామకృష్ణ, వెూగులూరు వైకుంఠం, మోగులూరు చిన్న వెంకయ్య, సజ్జల పూర్ణచంద్రరావు, పగడాల బాల తదితర నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరినీ టీడీపీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి పిలుపు వైసిపి గెలుపు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

విశాఖ దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కి మద్దతుగా ఏపీ స్టేట్ వైడ్ అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ ఫ్యాన్స్ సేవా సమితి తమ మద్దతును ప్రకటించారు, ఈ సందర్భంగా ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం సాయంత్రం "వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు"అన్న పోస్టర్ను వాసు పెల్లి చేతుల మీదగా ఆవిష్కరించారు, మహేష్ బాబు ఫ్యాన్స్ బి సి హెచ్ అప్పారావు ఆధ్వర్యంలో గణేష్ కుమార్ ను కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మల్ల మీరే వస్తారని మా మద్దతు మీకే అంటూ శాలువా కప్పి సత్కరించారు, దక్షిణం నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమారులు అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో అక్కినేని ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు బి రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పొన్నాడ మోహన్ రావు, సభ్యులు పీవీ రమణారెడ్డి, నవీన్ ప్రసాద్, డివి సంతోష్, కే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో తూగుతున్న జగన్ పాలన....!

**-జే బ్రాండ్ల ద్వారా ప్రభుత్వమే మద్యం అమ్మకాలు**
**-బిజెపి రాష్ట్ర నాయకులు పాకా**



**అక్షరవిజేత,భీమవరం :**

జగన్ పాలనలో ఐదేళ్ల పాటు ఆంధ్ర ప్రదేశ్ మత్తులో తూగుతుందని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. భీమవరంలోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యపాన నిషేధం పేరుతో జగన్ లక్ష కోట్లు లూటీ చేశారని, కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచారని అన్నారు. జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలు వైసీపీ నాయకులు తరలించారని, మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారు అన్నారు. 2020లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5 శాతం మంది మద్యం సేవిస్తున్నారని, 2021లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో ఏపీలో దాదాపు 31.4 శాతం మద్యం సేవిస్తున్నారని అన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జే బ్రాండ్లు ఏరులై పారుతున్నాయని, జే బ్రాండ్ ను అధిక ధరలతో ఎక్కడ పడితే అక్కడ అమ్మి పేదల రక్తాన్ని పీలుస్తున్నారని అన్నారు. ఢిల్లీ సీఎం మద్యం స్కామ్ కన్నా ఆంధ్ర సీఎం స్కాం మరింత దారుణమని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, పట్టణ అధ్యక్షులు కాయిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం... నారా భువనేశ్వరి



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో :**

చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని మాజీ ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు భార్య నారా భువనేశ్వరి శనివారం అన్నారు. "నిజం గెలవాలి" పేరిట అక్టోబర్ 25వ తేదీన నారా భువనేశ్వరి చేపట్టిన యాత్ర నేటితో ఎన్.టి.అర్ జిల్లా తిరువూరు లో ముగిసింది. సుమారు 95 నియోజకవర్గాల్లో పర్యటించి, సుమారు 203 కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబాలకు సుమారు రూ.3 లక్షల చెక్కును అందించి వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే సాధ్యం అవుతుందని అన్నారు. పేద ప్రజలకు ఆకలి తీర్చటానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే వాటిని తీసివేశారని

అన్నారు. ప్రస్తుతందాతల సహకారంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని అన్నారు.

ప్రజా వేదిక ద్వారా ప్రజల సమస్యల్ని విని పరిష్కరించేందుకు నిర్మిస్తే దాన్ని ధ్వంసం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఉంటే పోలవరం పూర్తి అయ్యదని.. రాష్ట్రానికి ఈ కరువు పరిస్థితి ఉండేది కాదని అన్నారు. కల్తీ మద్యానికి అలవాటు చేసి కుటుంబ వ్యవస్థను నాశనం చేశారాని ఆమె అవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వజయవాడ టి.డి.పి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని, తిరువూరు టి.డి.పి అభ్యర్థి కూలికిపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నెట్టెం రఘురామ్, పంచుపర్తి అనురాధ, ఎన్.టి.అర్ జిల్లాకు చెందిన టి.డి.పి నాయకురాలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెహారా కాలేజ్ లో ముగిసిన కెరీర్ గైడెన్స్ తరగతులు



**అక్షర విజేత గోపాలపట్నం::**

ప్రారంభ దశలోనే విద్యార్థులు సాంకేతిక విధానంతో ముందుకు వెళితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ప్రముఖ మానసిక వికాస నిపుణులు, వ్యక్తిత్వ సూపర్ స్కూల్ ఫౌండర్ సుధీర్ చంద్ర అన్నారు, నరవ బెహారా విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో కళాశాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మరియు వ్యక్తిత్వ వికాసం పై రెండు రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక తరగతులు శనివారంతో ముగిశాయి, ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సరైన ప్రణాళికతో సాంకేతిక పరంగా ముందుకు వెళితే భవిష్యత్తు ఉధ్వలంగా ఉంటుందని తెలిపారు, అలాగే విద్యార్థుల ప్రవర్తన చాలా ముఖ్యమని నువ్వు ఎంత చదువుకున్నా నీ ప్రవర్తన ద్వారానే నీకు గుర్తింపు లభిస్తుంది అని అన్నారు, డాక్టర్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా కావలసినది క్రమశిక్షణ అని తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల క్రమశిక్షణతో మెలగాలని సూచించారు, ఈ ప్రత్యేక తరగతులకు సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందని చైతన్య పేర్కొన్నారు, కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బస్సుయాత్ర కు చిరునవ్వుతో అభివాదం చెప్పిన వైఎస్ భారతి

**అక్షర విజేత,అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండవసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి తీసుకురావడానికి సిద్ధం సభలు ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించాడు ఎన్నికలలో పార్టీ 175 కు 175 25 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ప్రజలలో మమేకం కావడానికి రాయలసీమ నుండి బస్సు యాత్ర ప్రారంభించి పార్టీ నూతన ఉత్తేజాన్ని నింపారు ఈ సందర్భంగా తాడేపల్లిలో బస్సు యాత్ర చేరిన సందర్బంగా ఎంతో సంతోషంతో సిఎం జగన్ అభిమానుల మధ్య తాడేపల్లి జంక్షన్‌లో బస్సు యాత్రకు సంఘీభావం తెలిపిన సీఎం జగన్ సతీమణి వైయస్ భారతి. బస్సుయాత్రలో వస్తున్న ముఖ్యమంత్రికి అభివాదం చేసిన భారతి, ప్రతిగా బస్సులో నుంచి అభివాదం చేసిన ముఖ్యమంత్రి, చిరునవ్వుతో భారతీ జగన్ కు అభివాదం చెప్పుతుంటే ప్రజలు అభిమానులు కార్యకర్తలు నాయకులు మహిళలు ఇద్దరి వైపు చూస్తూ సంతోషంగా కళ్ళు ఆర్పకుండా ఈ దృశ్యాన్ని ఆస్వాదించారు.

# పశ్చిమ లో వైసీపీ విజయానికి కృషి చేయండి



**అక్షర విజేత గోపాలపట్నం:**

గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు, నియోజకవర్గంలో వైసిపికి అనుకూల పవనాలు వీస్తున్నాయని, వాటిని ఉపయోగించుకోవలసిన అవసరం ఉందన్నారు, శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని సూచించారు, ప్రతి ఓటరు ముఖ్యమని నేరుగా వారిని కలిసి ఓటును అభ్యర్థించాలని తెలిపారు, వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు విపులంగా తెలియజేయాలని సూచించారు, ప్రతి ఓటరు మద్దతు వైసీపీ వైపు ఉండేలా చూడాలని, క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్, పేడాడ రమణకుమారి, పీలా ఉమారాణి, డిప్యూటీ మేయర్ జియోని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు, మండల కమిటీ ప్రెసిడెంట్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# దాహం తీరుస్తున్న దాతలు

**అక్షరవిజేతరెంటచింతల:**



మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఆయా ప్రాంతాల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగునీటి సరఫరా కు మంచినీటి వథకాలం, పైవులైన్ల లేకపోవడం, ఉన్న బోర్ల మరమత్తులకు గురికావడంతో ప్రజలు తాగునీటికై అల్లాడుతున్నారు. ఈ ఏడాది వర్షాభావానికి తోడు ఎండలు తీవ్రం కావడంతో చాలాచోట్ల బావుల్లో నీరు అడుగంటింది. రక్షిత నీటి వథకాలు దిష్టిబొమ్మల మారాయి. ఇలా అనేక కారణాలతో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వేసవి నేపథ్యంలో సంబంధిత అధికారులు తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు అలమటిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ముందుకు వచ్చి గోలి, మల్లవరం, జెట్టిపాలెం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరా చేయడం సంతోషకరమని ఆయా గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. వేసవిలో వారికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని భరోసా ఇవ్వడం శుభపరిణామం.

# పశ్చిమ లో వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వండి:: ఆడారి ఆనంద్ కుమార్



**అక్షర విజయత గోపాలపట్నం:**

నిత్యం విధుల్లో తలమునకులై ఉండే ఉద్యోగులకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, వైసీపీ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు, శనివారం ఉదయం 56వ వార్డు మేఘాద్రి పేటలో సివిలీయన్స అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై జగన్నాథ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఆనంద్ ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, నియోజకవర్గంలో గత రెండున్నరేళ్ల కాలంలో 262 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు, అంతకుముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు వ్యాచ్ ను తిలకించారు, కార్యక్రమంలో 56 వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీను, 61 వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, జేసీఎస్ కన్వీనర్ పల్లా ఎర్ని కుమార్, ఐ ఎన్ టి యు సి, సి ఐ టి యు, బి ఎం ఎస్ యూనియన్ ప్రతినిధులు, బెహరా రవీంద్ర, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

విజేత



## మతతత్వ పార్టీలకు దూరంగా ఉండండి ....తిరువూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా కుమారి పిలుపు



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో :** దేశంలో బిజెపి పార్టీ తోపాటు రాష్ట్రంలో ఆ పార్టీకి మద్దతు ఇచ్చే పార్టీలకు దూరంగా ఉండాలని తిరువూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాంతియా కుమారి శనివారం పిలుపు నిచ్చారు. అన్ని వర్గాలను ఆదరెంచే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆ విలేఖర్లతో మాట్లాడుతూ తల్లిని,చెల్లిని పట్టించుకోని నాయకుడు రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తారని ఆమె ప్రశ్నించారు. దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి గా తమ తండ్రి కోనేరు రంగారావు డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్ లో సేవలు అందించారన్నారు. సోనియగాంధీ, రాహుల్ గాంధీల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ కూటమిగా గెలిపే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. నాన్న కోనేరు రంగారావు తో నియోజకవర్గ ప్రజలకు ఉన్న ప్రత్యక్ష పరిచయాలు ఆయన అందించిన సేవలు నన్ను గెలిపిస్తాయన్నారు. నాలుగు మండలాలలో పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుడ్డల రాంబాబు, మండల కార్యదర్శి పి శాతభూషణం సిపిఎం నాయకులు నాగరాజు జ్ఞానరత్నం, పి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి 16 రోజుల పండుగ



**అక్షర విజేత,రెంటచింతల:** మండల కేంద్రమైన రెంటచింతలలోని సుబ్బన్నతోటలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల శ్రీవారి కల్యాణం జరిగి 16 రోజులు అయిన సందర్భంగా శ్రీనివాసుడు, అలివేలుమంగా, పద్మావతిల 16 రోజుల పండుగ శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లు ప్రత్యేక వాహనంపై కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఓరుగంటి మారుతి శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, హెూమాలు జరిగాయి. భక్తులు దేవతామూర్తులకు పొంగళ్ళు నిర్వహించి నైవేద్యం అందజేశారు.స్వామి దంపతులకు పవళింపు సేవ నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ తరపున భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ ధర్మకర్త నాళం బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## గొల్లపూడి లో బొమ్మసాని తో కలసి ప్రచారంలో పాల్గొన్న వసంత

**–బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం**



**అక్షర విజేత మైలవరం, గొల్లపూడి ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లో శనివారం ఉదయం ఇంటింటికి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్ జిల్లా ఉ పాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ కి ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది. మీకు నేనున్నానంటూ వారందరికీ భరోసా కల్పిస్తూ ఆయన ముందుకు సాగారు. ప్రతి గుమ్మం కేపీ రాక కోసం ఎదురుచూసింది. మహిళలు హారతులు ఇచ్చారు, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహా కూటమి అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను ఆయన వివరించారు. మైలవరం నియోజకవర్గం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తను కృషి చేస్తానని వెల్లడించారు. వచ్చే నెల 13న పోలింగ్ అని మీ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ కూటమికి అఖండ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ దాసరి తమ్మన్న దొర ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఫలితాల ప్రభంజనం



**అక్షర విజేత ,గోకవరం:** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియల్ పరీక్ష ఫలితాల్లో గోకవరం లోని శ్రీ దాసరి తమ్మన దొర ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో చదువుతున్న విధ్యార్ధులు ఉత్తమ ఫలితాలను సాధించారు. వారిలో డి.మధుప్రియ ఎం పి హెచ్ డబ్ల్యు(నర్సింగ్) గ్రూప్ నుండి 500 మార్కులకు గాను 466 మార్కులు, సిహెచ్ భాను దుర్గా దేవి డైరీయింగ్ ( ఎల్ ఎం అండ్ డి )గ్రూప్ నుండి 500 మార్కులకు గాను 466 మార్కులు,ఎస్.సునీత ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) గ్రూప్ నుండి 500 మార్కులకు గాను 456 మార్కులు మరియు సిహెచ్ కృష్ణజ సి ఎస్ ఈ ( కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) 500 మార్కులకు గాను 440 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారు.అంతేకాకుండా మొత్తం ప్రథమ సంవత్సరం నుండి 40 మంది విద్యార్థులకు పైగా 400 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు.ద్వితీయ సంత్సరం నుండి ఆర్ నూకరత్నం ఎం పి హెచ్ డబ్ల్యు( నర్సింగ్) నుండి1000 మార్కులకు గాను 917 మార్కులు, టి కృపాజ్యోతి ఎం బి హెచ్ డబ్ల్యు(నర్సింగ్) నుండి 1000 మార్కులకు గాను 909 మార్కులు మరియు ఏ స్వామి డైరీయింగ్ ( ఎల్ ఎం అండ్ డి ) గ్రూప్ నుండి 1000 మార్కులకు గాను 897 మార్కులు సాధించిప్రథమ స్థానం లో నిలిచారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విధ్యార్ధులకు, అధ్యాపక బృందానికి మరియు ప్రిన్సిపాల్ కి కళాశాల చైర్మన్ శ్రీ దాసరి తమ్మన్న దొర అభినందించారు.

## యరపతినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ జంగా



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాస రావు పుట్టినరోజు సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం పిల్లుట్ల రోడ్డులోని నాగుల గుడి నందు ఏర్పాటు చెసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలోయరపతినేని శ్రీనివాసరావు,యువనాయకులు యరపతినేని మహేష్, నిఖిల్ పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించటం జరిగింది. అనంతరం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి, జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య పాల్గొని యరపతినేనికి శుభాకాంక్షలు తెలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలుయువత యరపతినేనికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్లలో గెలుపు టిడిపిదే

**–వరికెపూడిసెలను పూర్తి చేస్తాం**
**–గోదావరి జలాలతో పల్నాడు రైతన్న కష్టాలు తీరుస్తాం**
**–ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, జూలకంటి బ్రహ్మా రెడ్డి**



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** మాచర్ల గడ్డపైన ఈసారి గెలిచేది తెలుగుదేశం పార్టీయెనని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జూల కంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామంలోవెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ప్రజల కేరింతలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది,టిడిపి జనసేన బిజెపి క్యాడర్ లో నూతన ఉత్సాహం నిండింది.మాచర్ల నియోజకవర్గం కొత్త నాయకుడితో సు పరిపాలన కోరుకుంటుందన్నారు.ఈసారి తెదేపాను గెలిపించుకుని అభివృద్ధి, సంక్షేమాన్ని సంపూర్ణంగా అందించుకుందాం అని పిలుపునిచ్చారు.పల్నాడు జలనాడి వరికె పూడిశెల ప్రాజెక్టును సాకారం చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఇప్పటికే జల జీవన్ మిషన్ కింద మంజూరయిన నిధులతో కులాయి ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికీ నీటిని అందిస్తాం అన్నారు.నీటి సమస్యను పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తెచ్చి రైతన్న కష్టాలు తీరుస్తాం అన్నారు. ఇప్పటికె మాచర్ల నియోజకవర్గంలో జాతీయ రహదారులు నిర్మిస్తున్నాం, కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసుకున్నాం అని అన్నారు. ఈ సారి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి ని సాధిస్తాం అని చెప్పారు.ప్రజలు అలోచించుకోని ఓటేయ్యాలని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పల్నాడు అభివృద్ధి చేస్తామన్నారు.

## కేతనకొండ లో రచ్చబండ ఆత్మీయ సమావేశం



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి** రేపు మైలవరం పట్టణంలో సాయిబాబా గుడి పక్కన ప్రాంగణంలో జయహెూ బీసీ సదస్సును ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి మైలవరం నియోజకవర్గం బీసీ సోదర సోదరీమణులంతా ఉప్పెనలా తరలిరావాలని, బీసీల ఐక్యత చాటాలని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన రచ్చబండ ఆత్మీయ సమావేశంలో వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కి బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందన్నారు. వచ్చే నెలలో ఇదే తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ విలువైన ఓటును మహాకూటమి నుంచి పోటీ చేస్తున్న తనకు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో అందరూ యుద్ధంలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోడీ , చంద్రబాబునాయుడు బలపరిచిన అభ్యర్థిగా ఈనెల 22న తను నామినేషన్ వేస్తున్నానని, ఈ కార్యక్రమానికి కూడా అందరూ భారీగా తరలి వచ్చి, మీ ఆశీస్సులు, దీవెనలు అందజేయాలని కోరారు. నేను ఆకాంక్షించిన విధంగా మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందరూ తనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలగడ్డ గంగాధర్ ని పరామర్శించిన సర్నాల తిరుపతిరావు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి :** మైలవరం మండలం చంద్రాల గ్రామం మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధర కి ఇటీవల కాలికి దెబ్బ తగలడంతో ఇంట్లోనే ఉంటు రెస్ట్ తీసుకోవడం జరుగుతుంది.ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, జొన్నలగడ్డ గంగాధర ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తమ సేవలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజనగిరి పాలెం లో అవంతి ప్రచార




**అక్షర విజేత సింహాచలం::** గ్రేటర్ విశాఖ భీమిలి నియోజకవర్గం పరిధి విజనగిరిపాలెంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాస రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించార.ప్రచారంలో భాగంగా విజనగిరిపాలెంలో ఇంటింటికి తిరిగి భీమిలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు, గత ఐదు సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలను అందించిన జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి గా వస్తే మనకు మన బిడ్డల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలి అంటే మీకు నిత్యం అందుబాటులో ఉండే నన్ను గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా యరపతినేని పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిడుగురాళ్ల మండల జనసేన అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో యరపతినేని శ్రీనివాసరావుచే కేక్ కట్ చేయించి, దుశ్యాలువతో సత్కరించడం జరిగింది.అనంతరం పిలుట్ల రోడ్డు మదర్ థెరీసా ఆశ్రమ నందు, జానపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు పులగోరు నరసింహారావు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ,బస్టాండ్ వద్ద గల శ్రీ సాయి వృద్ధాశ్రమ నందు జానపాడు జనసేన పార్టీ నాయకులు మల్లెల రామాంజిసూరం నాగమల్లి అంబటి సాయి ఆధ్వర్యంలోవృద్ధులకు పండ్లు పంపిణీవృద్ధ మహిళకు చీరలు పంపిణీ కార్యక్రమం, తదనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు ఎల్ వి ఆర్ ఆధ్వర్యంలోవృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కూచిపూడి నృత్య ప్రదర్శన




**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైలం దేవస్థానం శనివారం సాయంత్రం నిర్వహించిన భాగంగా నిత్యకళారాధన వేదిక పై నెల్లూరు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, మూషికవాహన, భో శంభో, లింగాష్టకం, శివతాండవం, అర్ధనారీశ్వరం, శివలీలలు, తదితర గీతాలకు అష్టకాలకు సహస్ర, శ్రీనిధి, శ్రీజ, మనోజ్ఞ, స్ఫూర్తి, కారుణ్య, ప్రజ్య, ప్రణతి, శౌర్య, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com